నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

బుధవారం 15 నవంబర్ 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు : 12
WEDNESDAY, NOVEMBER 15, 2023 | | PAGES


**‘జానారెడ్డి గురించి నేను విమర్శ చేయదలుచుకోలె. ఆయన ఆర్‌అండ్‌బీ మంత్రిగా ఉన్నప్పుడు నాలుగు రోడ్లు తప్ప ఇక్కడ ఏమీ జరుగలే.** రేపు కూడా జరిగేది ఉండదు. బీఆర్‌ఎస్ అభ్యర్థి నోముల భగత్ యువకుడు. బలహీన వర్గాల బిడ్డ. మంచి ఉత్సాహవంతమైన యువకుడు, విద్యావంతుడు, వినయమున్న వ్యక్తి. ఇలాంటి వ్యక్తిని గెలిపిస్తే కులం, మతం లేకుండా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతది. నోముల భగత్‌ను గుండెల కత్తుకొని గెలిపించండి. మీ సాగర్ అభివృద్ధి బాధ్యత నాది. నేనే అన్ని పనులు చేయిస్తానని మనవి చేస్తున్న’ అని బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ నాగార్జునసాగర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హాలియాలో మంగళవారం జరిగిన నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ఆశేష జన సందోహాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. నెల్లికల్లు లిఫ్ట్‌ను వచ్చే ఏడెనిమిది నెలల్లో పూర్తి చేసి, ప్రారంభించేందుకు తానే స్వయంగా వస్తానని కేసీఆర్ ప్రకటించారు. సాగర్ ఆయకట్టుకు నీరు ఇవ్వడంతోపాటు నీటి తీరువాను రద్దు చేసిన ఘనత బీఆర్‌ఎస్ సర్కార్‌దేనని వివరించారు. ఆనాడు రెండేండ్లలో 24గంటల కరెంటు ఇస్తే గులాబీ కండువా మెడలో వేసుకుంటానని జానారెడ్డి ప్రకటించి ఆ తర్వాత మాట తప్పాడని విమర్శించారు. మాట తప్పడమే కాదు.. ఉప ఎన్నికల్లో భగత్‌పై పోటీకి దిగితే ప్రజలే బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో జరిగిందేమిటి? బీఆర్‌ఎస్ పాలనలో జరుగుతున్నదేమిటి? ఇక్కడి ప్రజలు ఆలోచించాలని కోరారు. సాగర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి నోముల భగత్‌ను 70నుంచి 80వేల భారీ మెజార్టీతో గెలిపిస్తే నాగార్జునసాగర్ అభివృద్ధి బాధ్యత తనదని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్14(నమస్తే తెలంగాణ)*

5,6,7లో..



- నేను స్వయంగా వచ్చి లిఫ్ట్ ప్రారంభిస్తా
- నీటి తీరువా రద్దు చేసింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే
- సాగర్‌లో మిగిలి ఉన్న పనులన్నీ పూర్తి చేసే బాధ్యత నాది
- జానారెడ్డి హయాంలో జరిగిందేమీ లేదు
- 24 గంటల కరెంటుపై మాట తప్పి పోటీకి దిగిన జానారెడ్డి

# భగత్ గెలుపుతోనే సాగర్‌కు మరింత మేలు

**80వేల మెజార్టీతో గెలిపించాలి | ఏడెనిమిది నెలల్లో నెల్లికల్లు లిఫ్ట్ పూర్తి**

హాలియా ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్



ప్రజలకు నమస్కరిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి నోముల భగత్



హాలియాలో సీఎం కేసీఆర్ బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరైన జనం

- కోమటిరెడ్డి బ్రదర్స్ పైసలిస్తరు.. కానీ కారుకే ఓటేయండి
- నల్లగొండ, మునుగోడులో వాళ్ల ఓటమి ఖాయం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- చిట్యాలలో బీఆర్‌ఎస్ నకిరేకల్ అభ్యర్థి, చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా రోడ్‌షో
- పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానులు, బీఆర్‌ఎస్ శ్రేణులు

# లింగన్నను ఆశీర్వదించండి..

**నియోజకవర్గం అన్ని రంగాల్లో ప్రగతి పరుగులు**

- మరోసారి గెలిపిస్తే నకిరేకల్ మరింత అభివృద్ధి
- ఇండస్ట్రియల్ పార్కు, చిట్యాల ఫ్లైఓవర్, పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు
- అధికారంలోకి రాగానే తొమ్మిది నెలల్లో బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు పూర్తి
- రూ.వందల కోట్లతో అభివృద్ధి చేశాం..
- బీఆర్‌ఎస్‌తోనే నా జీవితం.. ప్రజలే నా బలం, బలగం : చిరుమర్తి

12లో..



చిట్యాల రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన నకిరేకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, ఎంపీ బడుగుల, జడ్పీ చైర్మన్లు బండ నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్‌ఎస్ నేతలు దూదిమెట్ల బాలరాజు యాదవ్, చెరుకు సుధాకర్, చాడ కిషన్‌రెడ్డి, గుత్తా అమిత్‌రెడ్డి, ప్రసన్నరాజ్ తదితరులు

**‘పదేండ్ల క్రితం నకిరేకల్ నియోజకవర్గం ఎట్లుండే. ఇప్పుడు ఎట్లైంది. అభివృద్ధి చేస్తున్నడని లింగన్నను ఓడించాలని చూస్తున్నరు.** కాంగ్రెస్ కుట్రలకు ఆగం కావద్దు. గందరగోళ పడొద్దు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే లింగన్నను ఆశీర్వదించండి. కోమటిరెడ్డి బ్రదర్స్ పైసలు పంచుతరు, తీసుకున్నా కారు గుర్తుకే ఓటేయండి. మళ్లీ మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది’ అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. చిట్యాల పట్టణంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా మంత్రి కేటీఆర్ మంగళ వారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, నాటి కరెంట్ కష్టాలు యాది తెచ్చుకోవాలని కోరారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్, బీజేపీ గంగిరెద్దులా వస్తున్నాయని, ఆ పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. చిరుమర్తి గెలిస్తే చిట్యాలలో పాలిటెక్నిక్ కాలేజీ, ఫ్లైఓవర్, వెలిమినేడులో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తామని తెలిపారు. చిట్యాల రోడ్ షో ఎన్నికల ప్రచార సభలా లేదని, చిరుమర్తి లింగయ్య విజయోత్సవ సభలా ఉన్నదని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

*– యాదాద్రి భువనగిరి, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ)*



చిట్యాలలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రోడ్ షోకు పెద్ద ఎత్తున హాజరైన జనం